RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి98 పేజీలు 04 సోమవారం22సెప్టెంబర్2025



# కాంగ్రెస్ కండువాలు ఎందుకు కప్పారు?

మన సాక్షి గొంతుక డెస్క్ పార్టీ మారకపోతే కండువా ఎందుకు కప్పారని, పార్టీ మారిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో ఎందుకు పాల్గొన్నారని హరీష్ రావు నిలదీశారు.పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఆయన నైతికతను ప్రశ్నిస్తున్నాయని అన్నారు. “పార్టీ మారిన ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని రేవంత్ రెడ్డి గారు అంటున్నారు. మరి అలాంటప్పుడు వాళ్ళకి కాంగ్రెస్ కండువాలు ఎందుకు కప్పారు? కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో వాళ్ళు ఎందుకు కూర్చున్నారు?” అని హరీష్ రావు సూటిగా ప్రశ్నించారు.

# సిద్దిపేటకు రావాలంటే ఆంక్షలా?



మన సాక్షి గొంతుక డెస్క్ సిద్దిపేటకు రావాలంటే ఆంక్షలు ఉంటాయా? ఈ కుట్రలు సాగవు. సిద్దిపేట ఎవరి జాగీరు కాదు, ఇలాగే వ్యవహరిస్తే మళ్ళీ.. మళ్ళీ వస్తానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.కుల, మతాలు కలిసి ఉండాలనే స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమంలో కాళ్ళకు బలపం కట్టుకుని తెలంగాణ మొత్తం తిరిగానని, అప్పుడు ఉద్యమం లేదని గుర్తు చేశారు. 2004లో కేసీఆర్ ఎంపీగా పోటీ చేసిన రోజుల్లో ఎంకరేజింగ్ కోసం హరీష్ రావును సిద్దిపేటకు తీసుకువచ్చారని కవిత గుర్తు చేశారు. ఆయన మాత్రం సిద్దిపేటను ప్రైవేట్ ప్రాపర్టీగా, ఓ కేజీఫ్ లా మార్చుకున్నారని ఆరోపించారు. ఎవరి ఆంక్షలు పట్టించుకోమని, సిద్దిపేట ఎవరి జాగీరు కాదని కవిత హెచ్చరించారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రులు



మన సాక్షి గొంతుక డెస్క్ హనుమకొండలోని వెయ్యి స్థంబాల గుడి ఆవరణలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి క్రిష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు.మంత్రులు కొండా సురేఖ, సీతక్క మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి కాసేపు సందడి చేశారు. మహిళలు అధికనగా పాల్గొన్నారు.

# జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకో



మన సాక్షి గొంతుక డెస్క్ గతంలో జగన్ ఎంపీగా, ఐదేళ్లు ప్రతిపక్ష నాయకుడిగా, ముఖ్యమంత్రిగా చేశారని.. ఆయనకు రూల్స్ తెలియకుండా కామెంట్స్ చేస్తారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. భారత రాజ్యాంగం 190(4) చాలా స్పష్టంగా ఉందని తెలిపారు. ఎవరైనా లీవ్ ఆఫ్ ఆక్షన్స్ అడగకుండా కంటిన్యూస్‌గా 60 రోజుల పాటు సమావేశాలకు హాజరు రాకపోతే శాసనసభ సభ్యత్వానికి, పార్లమెంటు సభ్యత్వానికి అనర్హులు అవుతారని జగన్‌కు తెలియదా అని నిలదీశారు. అసెంబ్లీ రూల్స్ నెట్‌లో ఉంటాయని జగన్ చూసుకోవాలని హితవు పలికారు రఘురామ కృష్ణరాజు.



# జెన్ జెడ్ వల్లే బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎక్స్ వేదిగా స్పందిస్తూ.. కేటీఆర్ కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బండి తన ట్వీట్‌లో “నేపాల్ జనరల్ జెడ్ బంధుప్రీతికి వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చారు. కానీ తెలంగాణలో మాత్రం జన్ జెడ్ ఉద్యమం మొదట బీఆర్ఎస్ పార్టీపైనే మొదలైందని, కేసీఆర్‌కు ఆయన పిల్లలను ఓటు వేయకుండా.. ను లోక్‌సభ ఎన్నిక ల్లో 0 సీట్లకు పరిమితం చేసి.. రాష్ట్రంలోని జెన్ జెడ్ యువత బీఆర్ఎస్ పాలన ను అంతం చేశారు

# సీఎం సాయం చేయలేదు

మన సాక్షి గొంతుక డెస్క్ వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది” అని హరీష్ రావు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండి కూడా నాలాలు శుభ్రం చేయించకపోవడం వల్లే వరదలు వచ్చాయని, గతంలో కేసీఆర్ నాయకత్వంలో నగరంలో నాలాలు శుభ్రం చేయించేవారని గుర్తు చేశారు.వరదల కారణంగా ఇళ్లలోని నిత్యావసర వస్తువులు కొట్టుకుపోయాయని, ప్రజలు తినడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వరద బాధితులకు ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదని విమర్శించారు. హైదరాబాద్‌లో వరదల్లో కొట్టుకుపోయి 7, 8 మంది చనిపోవడానికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని హరీష్ రావు ఆరోపించారు.



మన సాక్షి గొంతుక

సోమవారం22సెప్టెంబర్2025

# తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 21 హైదరాబాద్ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం భావితరాలకు ఆదర్శమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పద్మశాలి సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు గుర్రం మార్కండేయ పద్మశాలి సంఘం నేరేడుచర్ల మండల అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు అన్నారు కొండాల లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి కార్యక్రమాలను సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలి లో నిర్వహించిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం వారు మాట్లాడుతూ.కుల ప్రాంత వర్గాధిపత్యాలకు వ్యతిరేకంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం అసమానమైనదని, దొరలకు దేశముఖ్ లకు జమీందారులకు నిరంకుశ పెట్టి చాకిరికి ఆర్థిక దోపిడీని వ్యతిరేకించి వృత్తి పని వారలను సంఘటిత పరచడంలో బాపూజీ సేవలు స్లాఘనీయమని, దేశ స్వాతంత్ర పోరాటంలోనూ ఆ తర్వాత తొలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ పాల్గొన్నారని 19 మార్చి 1969 లో తెలంగాణ కోసం తన మంత్రి పదవి త్యాగం చేసిన క్షణం నుంచి చివరి శ్వాస వరకు తెలంగాణ సాధనే ఆకాంక్షగా జీవించారని వారు కొనియాడారు ఒకటి రెండు సందర్భాలలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా వ్యవహరించే అవకాశం వచ్చినప్పటికీ ఆనాటి అగ్రవర్ణాల కుట్రలతో అవకాశం తప్పిపోయినదని 97 సంవత్సరాల వయసులో కూడా ఢిల్లీలో ఎముకలు కొరికే చలిలోజంతర్ మంతర్ వద్ద దీక్ష చేసిన ఘన చరిత్ర కొండా లక్ష్మణ్ బాపూజీ ది అని ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నేరేడుచర్ల మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు, బీసీ జేఏసీ చైర్మన్ బొడ్డుపల్లి సుందరయ్య వైస్ చైర్మన్ సరికొప్పుల నాగేశ్వరరావు బి ఆర్ ఎస్ నాయకులు రాపోలు నవీన్ బీసీ జేఏసీ నాయకులు బుడిగే చంద్రయ్య కొమరాజు వెంకట్ పరికె భరత్ కాలం నాగయ్య వల్లం కొండ హరిబాబు, మనోజ్ ఉపేందర్ కొమరాజు లక్ష్మయ్య చందమల్ల వెంకన్న పాల్గొన్నారు.





మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు పాలకుర్తి, అంతర్గం మండలాల అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలపై చర్చించారు. నియోజకవర్గ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, శాశ్వత అభివృద్ధి పనులు, విద్య, వైద్యం, రహదారులు, శుద్ధి జలాలు, పారిశుధ్య సదుపాయాలు వంటి రంగాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ప్రత్యేకించి రాబోయే నెలల్లో చేపట్టవలసిన అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సమగ్రంగా చర్చించిన ఎమ్మెల్యే గారు, ప్రతి గ్రామం, ప్రతి వార్డు అభివృద్ధే తన ధ్యేయమని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రహదారి మరమ్మతులు, కాలువల నిర్మాణం, పార్కులు, వీధి దీపాలు వంటి సదుపాయాలను వేగవంతంగా అమలు చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కూడా ఈ సందర్భంగా తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు కల్వర్టు సంగతి జర చూడండి...

## సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 21 హైదరాబాద్ గౌరవ అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఈ కల్వర్టు గురించి జర పట్టించుకోండి అని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మంత్రికి విన్నవించారు.ఆదివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లోని జాన్ పహాడ్ రోడ్డులో పొంగిపొర్లుతున్న కల్వర్టురును సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.చిన్నపాటి వర్షానికి కూడా పొంగిపొర్లుతూ వాహనదారులతోపాటు ప్రజలను కూడా తీవ్ర ఇబ్బందులు పాలు చేస్తున్న ఈ కల్వర్టు వల్ల దక్కన్ సిమెంట్స్ లాంటి ఫ్యాక్టరీలకు వెళ్లే భారీ వాహనాలు సైతం కల్వర్టు కనిపించక ప్రమాదం పాలయ్యే పరిస్థితి నెలకొని ఉన్నదని తక్షణమే నిధులు మంజూరు చేసి ఈ కల్వర్టును నిర్మాణం చేయాలని ఇటీవలనే జిల్లా కలెక్టర్ కూడా సందర్శించాడని అందువల్ల తమరు తక్షణం నిధులు మంజూరు చేసి ఈ కల్వర్టు నిర్మాణం చేయకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నదన్న విషయాన్ని గమనించాలని ఆయన మంత్రికి విన్నవించారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటేనే అభివృద్ధి అని అభివృద్ధి అంటేనే ఉత్తమ్ కుమార్ రెడ్డి అనే పేరు ఈ ప్రాంత ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న మీరు ఈ చిన్న కల్వర్టు కోసం దృష్టి పెట్టాలని అలాగే స్థానిక కాంగ్రెస్ నేతలు కూడా ఈ కల్వర్టు సందర్శించి ప్రజల ఈతి బాధలను గమనించి వారి ఇబ్బందులు తొలగించేందుకు దృష్టి సారించాలని సిపిఐ పార్టీ ప్రధానంగా సూచిస్తుందని సమస్య ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి సంబంధిత అధికారులకు ప్రజాప్రతనిధులకు సిపిఐ పార్టీ సమస్య పరిష్కార కోసం కృషి చేస్తున్న విషయాన్ని అందరూ గమనించాలని ఇది ప్రజలందరి సమస్య కాబట్టి తక్షణమే స్పందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఆయన వెంట ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ యువజన విభాగం నాయకులు చంద మళ్ల నవీన్ మైనార్టీ విభాగం ఇన్సాఫ్ నాయకుడు పుల్లీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా తడుక రామస్వామి 29వ వర్ధంతి వేడుకలు...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 21 హైదరాబాద్ ప్రముఖ జర్నలిస్ట్ రాజగోపాల్ తండ్రి తడుక పెద్ద రామస్వామి 29వ వర్ధంతి వేడుకలు అంగరగా వైభవంగా జరిగాయి. నీరుకుళ్ళ గ్రామంలో తడుక నరసయ్య పెద్ద కుమారుడైన తడుక పెద్ద రామస్వామి తండ్రి బాటలో నడుస్తూ కమ్యూనిస్టు యోధుడిగా అలనాటి నర్సంపేట నియోజకవర్గాన్ని ఏకధాటిగా 25 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఏలిన కామ్రేడ్ ఓంకార్ ప్రియ శిష్యుడైన తడుక పెద్ద రామస్వామి కమ్యూనిస్టు యోధుడిగా ఎన్నో పోరాటాలు చేస్తూ ముందు సాగిన వ్యక్తిగా గుర్తింపు పొందాడు. ఆ తర్వాత మంచి కళాకారుడిగా అనేక కళలను తనలో మేలవించుకుంటూ ఎన్నో నాటక రంగస్థలంలో వివిధ పాత్రలు పోషించుకుంటూ చుట్టూ ఉన్న మండలాల్లో తనదైన శైలిని ఏర్పరచుకున్న రామస్వామి తండ్రికి తగ్గ తనయుడుగా మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాడు. ఎన్నో కష్టనష్టాలు ఓర్పుతో ముందుకు సాగిన తన జీవితం పేదల పట్ల అభ్యున్నతమైన ప్రేమ అతనిని చిరస్థాయిలో నిలచాయి. 29 సంవత్సరాల క్రితం పేదవాడికి అందలేనంత స్థాయిలో ఉన్న ప్రైవేట్ వైద్యం నోచుకునే ఆ గ్రామంలో ఉన్న అతనికి గుండెపోటు అనే కాటుతో అకాల మరణం చెందాడు. వైద్యం అందాలంటే హైదరాబాద్ 150 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ఆ వైద్యానికి నోచుకోలేక అతడు మరణం చెందాడు. నీరుకుళ్ళ గ్రామంలో మంచి పేరు ఆప్యాయత అనురాగం సంపాదించుకున్న అతని మరణం పట్ల చుట్టు గ్రామాలలో ఉన్న అతని అభిమానులు వేలాదిగా తరలివచ్చి అతని అంతక్రియల్లో పాల్గొన్నారు. రామస్వామి పెద్ద కుమారుడు వేణుగోపాల్ చిన్న కుమారుడు రాజగోపాల్ జర్నలిస్ట్ గా చుట్టూ ఉన్న గ్రామాలలో సుపరిచితులు పెద్దల అమావాస్య ఆదివారం రోజున తడుక పెద్ద రామస్వామి వర్ధంతి వేడుకలు హైదరాబాదులోని బాలనగర్ లో జరిగాయి. ఈ వేడుకలకు బాలానగర్ ప్రాంతంలో గల పోలీస్ ఆఫీసర్లు వివిధ రాజకీయ పార్టీ నేతలు పాల్గొని ఆ కమ్యూనిస్టు యోధుడికి నివాళులు అర్పించారు.

# ఏడుగురు నిందితుల అరెస్టు

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన నిధులను మోసపూరితంగా దుర్వినియోగం చేసిన కేసులో జూబ్లీహిల్స్ పోలీసులు మరోసారి గట్టి చర్యలు చేపట్టారు. మొత్తం రూ.8,71,000 నిధులను కుంభకోణానికి గురిచేసిన ఏడుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టయిన వారిని నకిలీ లబ్ధిదారులుగా గుర్తించి, మంజూరైన చెక్కులను తమ వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసి, ఆ మొత్తాన్ని నగదుగా మార్చుకున్నారని విచారణలో తేలింది. దీంతో ప్రభుత్వం మోసపోయడమే కాకుండా నిజమైన లబ్దిదారులు న్యాయం పొందకుండా మిగిలిపోయారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో పోట్ల రవి (46), జనగామ నాగరాజు (40), మాటేటి భాస్కర్ (33), ధర్మారామ్ రాజు (50), కాంపల్లి సంతోష్ (35), చిట్యాల లక్ష్మి (65), ఆసంపెల్లి లక్ష్మి ఉన్నారు. వీరంతా పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు చెందినవారని పోలీసులు తెలిపారు. వీరిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్లు 254/2024, 273/2024, 284/2024, 470/2025, 476/2025 కింద కేసులు నమోదు చేశారు. నిందితులపై భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్లు 409, 417, 419, 467, 120(బి)తో పాటు ఐటీ చట్టంలోని 66(సి) కింద నేరాలు మోపబడ్డాయి. విశ్వసనీయ సమాచారం మేరకు జూబ్లీహిల్స్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎం.సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి సెప్టెంబర్ 18న ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్లో ఏడుగురిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు. విచారణలో నిందితులు నేరంలో తమ ప్రమేయాన్ని అంగీకరించడంతో వారిని అధికారికంగా అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కోసం కోర్టులో హాజరుపరిచారు. నిందితులు గోదావరిఖని పట్టణం చెందిన వారని పోలీసులు తెలిపారు. ఇదే. కేసులో భాగంగా గతంలో జూలై 15న నిందితులు జోగుల నరేష్ కుమార్ (42), బాలగోని వెంకటేష్ (37), కొర్లపాటి వంశీ (24), పులిపాక ఓంకార్ (34)లను పోలీసులు అరెస్టు చేశారు. వీరు కూడా అదే తరహా మోసపూరిత పథకాన్ని అమలు చేసి నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మంత్రి కార్యాలయంలో పనిచేసిన నిందితుడు ఎన్నికల అనంతరం 230 మంజూరైన కానీ పంపిణీ కాని చెక్కులను చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకున్నాడు. వాటిలో 19 చెక్కులను నకిలీ వివరాలతో జూబ్లీహిల్స్ ఎస్బిఐ బ్రాంచ్లో జమ చేసి మొత్తాన్ని ఉపసంహరించుకున్నాడు. ఆ మొత్తం సహనిందితుల మధ్య పంచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు వెనుక ఉన్న మొత్తం నెట్వర్క్ న్ను బయట పెట్టేందుకు పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఇప్పటికే మరికొందరిని గుర్తించగా వారు పరారీలో ఉన్నారని వెల్లడించారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దుర్వినియోగం చేసిన నిధులను తిరిగి ప్రభుత్వ ఖజానాకు చేర్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎం. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. వెంకటేశ్వర రెడ్డి మార్గదర్శకత్వంలో, ఎగ్సిచి ఎస్. వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (జూబ్లీహిల్స్ డివిజన్), డీసీపీ ఎస్.ఎం. విజయ్ కుమార్ (వెస్ట్ జోన్, హైదరాబాద్) పర్యవేక్షణలో దర్యాప్తు జరుగుతోంది. ఈ కుంభకోణం వెలుగులోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ముఖ్యమంత్రి సహాయనిధి వంటి అత్యవసర నిధులను కూడా నకిలీ లబ్దిదారులు లక్ష్యంగా చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. నిజమైన బాధితులు న్యాయం పొందేందుకు ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం, హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు పద్మశాలి సంఘం అధ్యక్షులు కుకుడాల ఆంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామని సుధాకర్, చెరుకుపల్లి ముత్యాలు, కొంగరి శ్రీను, గడ్డం కృష్ణ, గడ్డం శ్రీను, ముసని యాదగిరి, గద్దె నాగరాజు, పొదల కృష్ణ, మంగయ్య, కుకుడాల నరేష్, సంతోష్, గుజ్జరి నవీన్, అయిటిపాముల శ్రీను, కుకుడాల వెంకటేశ్వర్లు, నామని ఆనంద్, కోటి తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుంది.



మన// సాక్షి/ గొంతుక/గోదావరిఖని//గోదావరిఖని కమిషనరేట్.నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝూ అన్నారు. రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడారు .నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు



న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీ ఎన్ఎస్ డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకుతప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలని తెలిపారు. గత 4 నెల 26 నాడు భీమారానికి చెందిన ఒక మూగ, చెవిటి అయిన టువంటి మైనర్ అమ్మాయిని మానభంగం చేసిన. పి ఓ సిఎస్టి కేసు విషయం లో, శ్రీరాంపూర్ కి చెందిన, అనువాదకుడు కే. యోసేపు కోర్ట్ లో సదరు బాధితురాలు తెలియపరచిన సైగలను అనువాదం చేసి కోర్ట్ లో సాక్ష్యం చెప్పి నారు. ఈ కేసులో న్యాయమూర్తి నిందితునికి 20 సంవ త్సరాల జైలు శిక్ష 12500 జరిమానా తో పాటు బాధితు రాలికి 7 లక్షల రూపాయల పరిహారాన్ని ఇవ్వవలసిందిగా తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా కేసు లో నిందితునికి శిక్ష పడడంలో కీలకమైన బాధితురాలి సాక్ష్యాన్ని సాక్ష్యాన్ని అనువదించిన కే. యోసేపు ని సీపీ సన్మానించారు. సమీక్ష సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్. సిసి ఆర్ బి ఎస్ఐ చంద్ర కుమార్, సిసి హరీష్ తో పాటు పెద్ద పల్లి, మంచిర్యాలజోన్ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు

# విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించిన శాసనసభ్యులు జయవీర్

మనస్సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం





తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకుని తండాలో రెండు కోట్ల ఎనభై లక్షల వ్యయంతో నూతన సబ్ విద్యుత్ స్టేషన్ నిర్మాణ పనులకు  స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం, బి ఆర్ఎస్  పార్టీ సబ్ స్టేషన్ పనులు చేయకుండా జాప్యం చేసి, కాలయాపన తోటి కాలం వెళ్లదీసుకున్నారని గుర్తు చేశారు. విద్యుత్ సమస్య తో ఇబ్బంది పడుతున్న, గిరిజనులకు నేడు గిరిజనుల దశాబ్దాల కల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. గిరిజనులకు భూసమస్యలపై పైలేట్ ప్రాజెక్ట్ లో భాగంగా అతి త్వరలో పెద్ద మీటింగ్ ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా నూతన పట్టా పాసుపుస్తకాలు అందజేయబోతున్నామని అన్నారు. అదేవిధంగా ఎస్సీ , / ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు క్రింద నాయకుని తండా టు సపావత్ తండా, జమ్మన కోట టు పైలాన్, గోడుమడక టు తునికి నూతల, రంగుండ్ల టు లక్ష్మి పురం లింక్ రోడ్లు వేస్తామనిన్నారు.  . వారితో పాటు ఈ కార్యక్రమంలో  మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, నియోజక వర్గ యువజన నాయకులు మేరావత్ మునినాయక్, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్,  ఉపాధ్యక్షులు లాలు నాయక్, నాయకులు బిచ్యాలు, నాగేందర్, కొండలు, వెంపటి శ్రీను, బిక్కు, శౌరి,కొండ, సర్మన్ జబ్బార్, శ్రీను, భీలు, తారాసింగ్, శ్రీరాములు, రమేష్, మోతి, పాండు, రంగసాయి,రాజు, నర్సింహా, విద్యుత్ అధికారులు డి ఈ శ్రీనివాస్ చారి, ఏడి  దీప్తి,తిరుపతయ్య, నాగేశ్వర్ రావు, ఏ ఈ వెంకట్ రెడ్డి, ఎం పి ఓ బిక్షం, ఆర్ ఐ  లక్ష్మి నర్సింహా,  లైన్ మేన్స్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





మన,// సాక్షి// గొంతుక// గోదావరిఖని //పెద్దపెల్లి జిల్లా.రామగుండం ప్లాంట్లో తలెత్తిన టెక్నికల్ ప్రాబ్లమ్ 38 రోజులుగా నిలిచిపోయినయూరియా ఉత్పత్తిప్లాంట్ రన్ అయ్యేందుకు మరో పది రోజులు పట్టే చాన్స్సాంకేతిక లోపాలతో ఖరీఫ్ సీజన్ లో పలుమార్లు షట్ డౌన్ ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సీఎల్) ప్లాంట్ యూరియా తయారీ ఇంకా లేట్ అయ్యేలా ఉంది. గత ఆగస్టు 14న ప్లాంట్ లోని హెచ్ టీఆర్మెషీన్ టెక్నికల్ ప్రాబ్లమ్ తలెత్తింది. 38 రోజులుగా రిపేర్లు చేస్తున్నా ఇంకా కంప్లీట్ కాలేదు. డెన్మార్క్ నుంచి వచ్చిన టెక్నికల్ టీమ్ తో పాటు ఎల్అండ్ టీ టీమ్ రిపేర్ చేస్తోంది. ప్లాంట్ రన్ చేయడానికి ఇంకా పది రోజులు పట్టనున్నట్టు తెలుస్తోంది. 2021, మార్చి 22న ప్లాంట్ లో యూరియా ఉత్పత్తి ప్రారంభమైంది. ఇప్పటి వరకు 20 సార్లు టెక్నికల్ ప్రాబ్లమ్స్తలెత్తాయి. గత మే 8 నుంచి జూన్ 15 వరకు 39. రోజులు, జులై 16 నుంచి ఆగస్టు 4 వరకు 20. రోజులు ప్లాంట్ షట్ డౌన్ అయింది. ప్రస్తుతం ప్లాంట్ లో అమ్మోనియా లీక్ కావడంతో షట్ డౌన్ చేశారు. గత ఆగస్టు 14 నుంచి 38రోజులుగా ప్లాంట్ షట్ డౌన్లోనే ఉంది.హెచ్ టీఆర్ మెషీన్ ముంబైకి..ప్లాంట్లో యూరియా ఉత్పత్తి ప్రక్రియలోసింథసిస్ గ్యాస్ ప్రొడ్యూస్చేసేందుకు ఏర్పాటు చేసిన హీట్ ట్రాన్స్ ఫార్మింగ్లోఫార్మర్ (హెచ్ టీఆర్ )లో గత ఆగస్టు 14న టెక్నికల్ ప్రాబ్లమ్ తలెత్తింది. కం పెనీలో 11.70 శాతం వాటా కలిగిన డెన్మార్కు చెందిన హల్డర్షిప్కంపెనీ హెచ్ఎటీఆరెమెషీన్ ను ఏర్పాటు చేసింది. ప్లాంట్లో టెక్నికల్ ప్రాబ్లమ్ రాగానే వెంటనే హల్డర్ కంపెనీ ప్రతినిధులకు సమాచారం అందించగా వచ్చారు. ఎల్ అండ్ టీ సంస్థ అధికారు లతోకలిసి రిపేర్లు చేపట్టారు. ప్లాంట్లోని ఒక పార్ట్ ను రిపేర్ కోసం పది రోజుల కింద ప్రత్యేక ట్రక్కో ముంబైకి తీసుకెళ్లారు. అది వచ్చిన తర్వాతే రి పేర్లకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుదృష్టి పెట్టాలిఇకముందైనా ప్లాంట్ నిర్వహణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. ప్లాంట్లో నిత్యం టెక్నికల్ సమస్యలు వస్తున్నాయి. మరోవైపు సెంట్రల్ ఆఫీసును నోయిడా నుంచి రామగుండం తరలించాలనే డిమాండ్వినిపిస్తోంది. ఇలా ఎందుకంటే.. ప్లాంట్ లో ఏదైనా సమస్య తలెత్తితే.. ఉన్నతాధికారులు త్వరగా స్పందించేందుకు ఆస్కారం ఉంటుంది.తెలంగాణకు యూరియాను అందించే ప్లాంట్ పై 11 శాతం వాటా కలిగిన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఫోకసెపెట్టాలి.ప్లాంట్లో రిపేర్లు చేస్తున్న ఉద్యోగులుచేపట్టి ప్లాంట్ ను రన్ చేసే చాన్స్ ఉంది. రబీ సీజన్ కైనా అందించేనా..?ప్రస్తుతం ప్లాంట్ షట్ డౌన్కారణంగా ఖరీఫ్ సీజన్ లో యూరియా ఉత్పత్తి చేయలేకపోయింది. జూన్ నుంచి ఇప్పటి వరకు పలుమార్లు ప్లాంట్ షట్ డౌన్ అయింది. దీంతో సుమారు 4.24 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి నిలిచిపోయింది. ప్లాంట్ లో తయారయ్యే యూరియాలో తెలంగాణకే సగానికి పైగా కేటాయింపులు చేసేవారు. ఇప్పుడు యూరియా ఉత్పత్తి నిలిచిపోవడంతో కొరత ఏర్ప డింది. కాగా.. అక్టోబర్నుంచి మొదలయ్యే రబీ సీజనైకైనా యూరియా అందుతుందా? అనే సస్పె న్స్ నెలకొంది.



# శ్రీ శ్లోక స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల  నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం,హాలియా మున్సిపాలిటీ  లోని శ్రీశ్లోక స్కూల్ లో బతుకమ్మ పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాలియా మున్సిపాలిటి కమీషనర్ శ్రీ మందడి రామదుర్గారెడ్డి హాజరై వారు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు తెలంగాణ నిలయమైతే అందుకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. ప్రకృతిని ఆరాధిస్తూ.తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ. ఇదొక పూల పండుగ. ఎక్కడా లేని విధంగా ప్రకృతిని పూజించే పండుగ. ఈ పండుగ అంటే ఆడపిల్లలకు చాలా ఇష్టం. పేద ధనిక తేడాలు లేకుండా అందరూ కలిసిమెలిసి అడుతూ పాడుతూ బతుకమ్మని కీర్తిస్తూ జరుపుకునే పండుగ అని,  ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన శ్లోక స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించి, విద్యార్థుల తల్లులు తెచ్చిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోక స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు పాల్గొని బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్, కుకుడాల సంతోష్, కుకుడాల నరేష్, గుజ్జరి నవీన్,ప్రిన్సిపాల్ ఫహ సిద్ధికి , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.





# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన. నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.

మన సాక్షి గొంతుక ప్రతినిధి నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం.ఎస్ వి.గార్డెన్స్ నందుమాజీ మున్సిపల్ చైర్మన్, తిరునగర్ భార్గవ్ మాతృమూర్తి మల్లీశ్వరమ్మ దశ దిన కార్యక్రమంలో పాల్గొని,ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి



# ఆరోపణలు నిరూపించు ప్రజల మధ్యలో ఏ శిక్షకైనా సిద్ధమే..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 21 హైదరాబాద్ సంక్షేమ పథకాలు అర్హులైన  పేద ప్రజలకు దక్కాలని పోరాడుతున్న తనపై కాంగ్రెస్ పార్టీ నాగయ్యపల్లి గ్రామ అధ్యక్షుడు  యూత్ కాంగ్రెస్ నాయకుడు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అది నిరూపిస్తే ప్రజాకోర్టులో శిక్షకు నేను సిద్ధమని లేదంటే ప్రజా శిక్షకు మీరు సిద్ధమా అని  ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ప్రశ్నించారు.ఆదివారం మండలంలోని నాగయ్య పల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,ఎస్సీ కార్పొరేషన్ రుణాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దక్కించుకుంటూ అర్హులైన పేదలకు అన్యాయం చేస్తున్నారని బాధితులతో కలిసి ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తే జీర్ణించుకోలేక అంబేద్కర్ విగ్రహం పేరిట డబ్బులు వసూలు చేశానని,అసైన్డ్ భూముల కోసం పేదల వద్ద డబ్బులు తీసుకున్నట్లు అసత్య ఆరోపణలు చేస్తున్నారని దమ్ముంటే అంబేద్కర్ సెంటర్లో బహిరంగ చర్చకు వచ్చి ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ విసిరారు.మీలా మనువాద పార్టీలో పనిచేసే బానిసను కాదని కమిట్మెంట్తో లాభాపేక్ష లేని ప్రజాసంఘాల నాయకుడిగా నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్నానని, నేనంటే ఏంటో జిల్లా ప్రజలకు తెలుసునని ఆయన వారినుద్దేశించి స్పష్టం చేశారు.సంక్షేమ పథకాలు ప్రభుత్వాలు ఇచ్చే బిక్ష కాదని, రాజ్యాంగం కల్పించిన హక్కు మాత్రమేనని గుర్తుంచుకోవాలని పేదలకు సంక్షేమ పథకాల కోసం ఎంతవరకైనా రాజీ లేకుండా, నిస్వార్థంగా పోరాడుతానని, నిస్వార్థంగా పనిచేసే నన్ను ఒకటంటే నేను పది అంటానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్,గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, మాజీ సర్పంచ్ మాదాసి సాంబయ్య, మాజీ వార్డ్ మెంబర్ బోడోల సాంబయ్య లతోపాటు పెద్ద ఎత్తున మహిళ నాయకులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
సోమవారం22సెప్టెంబర్2025



### ఘనంగా పాతాళ త్రికోణ సుందరి మహా ఆలయంలో

## శుక్రలక్ష్మీ మహాహెూమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడలో శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో ఆదివారం భాద్రపద అమావాస్య సందర్భంగా శుక్రలక్ష్మి మహా హెూమం ఘనంగా జరిగిందని ఆలయ చైర్మన్ మాధవరెడ్డి తెలిపారు. హెూమంలో పాల్గొన్న భక్తులు తొమ్మిది రూపాయల నాణెములు హెూమంలో వేశారు. తదనంతరము రామేశ్వర సముద్రంలో కలుపబడునని ఆలయ నిర్వాహకులు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



## ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం

### చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం అని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని మణిదీపిక గార్డెన్ లో జరిగిన ఫస్ట్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ డెమో కప్- 2025 కార్యక్రమం డిఎస్ఎస్ కేఏ ఫౌండర్, ప్రెసిడెంట్ గడ్డం కుషాల్ ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. కరాటేలో గెలుపొందిన విద్యార్థులకు ఎంపీ మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కరాటేలో శిక్షణ పొందడం వల్ల ఆత్మరక్షణతో పాటు శారీరక ధృడత్వం చేకూరుతుందన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన కుషాల్ ను ఎంపీ అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా పట్టణంలో నిర్వహించాలని, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎంపీ కోరుకున్నారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, దండు రామ్మోహన్, వైభవ్ రెడ్డి, వీరప్ప, లోకేష్, వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

### చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి

## పోటెత్తిన భక్తులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి ఆదివారం అమావాస్య సందర్భంగా భక్తులు పోటెత్తారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.



## యాదగిరిగుట్టలో పాల ఉత్పత్తిదారుల సమావేశం

సెప్టెంబర్21మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు,నల్గొండ,రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సమావేశానికి యాదగిరిగుట్ట పట్టణంలో పెద్ద ఎత్తున జరగడంతో,హాజరైన ఆత్మకూర్ మండల నాయకులు,అలాగే ముఖ్యఅతిథిగా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన ఉప్పల యాదవ్,కోరే బిక్షపతి,నాయకులు కొట్టేటి శ్రీనివాస్,సోలిపురం రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,





### మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా

## ఎన్నికైన వారికి సన్మానం

సెప్టెంబర్21మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన కూరెళ్ళ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులను,జడ్పీహెచ్ఎస్ కూరెళ్ళ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆరేడ్ల వెంకట్ రెడ్డి ఘనంగా సన్మానించారు,ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారు జడ్పీహెచ్ఎస్ పల్లెర్ల జిహెచ్ఎం డాక్టర్ శ్రీనివాసరావు,జి సైదులు ఎస్ ఏ సోషల్ జడ్పీహెచ్ఎస్ కూరెళ్ళ,రామకృష్ణ ఎస్జిటి,ఎం పిపిఎస్ పోతిరెడ్డి పల్లి, మోహన్ కుమార్ ఎస్జిటి,ఎంపి పిఎస్ పల్లెర్ల,శైలజ ఎస్జిటి,ఎం పిపిఎస్ రాఘవాపురం,వీరందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తూ,భవిష్యత్తులో ఇలాంటి సన్మానాలు,అవార్డులు ఎన్నో అందుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని,ఉపాధ్యాయుల తరుపు నుంచి అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కూరెళ్ళ ఉపాధ్యాయులు వి అంజయ్య,కె శ్రీనివాస్,ఏ జానయ్య, జి వెంకన్న,ఎన్ సురేందర్,జి అండమ్మ,ఏ వేణు,డి మచ్చగిరి,ఏ రామానుజమ్మ,ఎం కృష్ణ,టి రాజయ్య,జాకీర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు,

## ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని// రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి వారికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగినది .ఈ కార్యక్రమంలో 42 వ డివిజన్ మాజీ,తాజా కార్పోరేటర్ బాల రాజ్ కుమార్ ,మోర శ్రీనివాస్, అడిచర్ల నంబయ్య, నూతి తిరుపతి, పిట్ట లక్ష్మీ నరసయ్య, గజ్జెల్లి వెంకటేశం, ఆడేపు చంద్రయ్య, వొడ్నాల రాజన్న , బూర్ల శ్రీనివాస్,మానాల ప్రభాకర్ ,గుండేటి ప్రభాకర్,ఆడెపు రవి, వొడ్నాల రాజయ్య, తాడికొండ రవీందర్, మంతెన శ్రీనివాస్, చీరాల సత్యనారాయణ, శ్రీనివాస్,రాజేశం అధిక సంఖ్యలో కులబాంధవులు పాల్గోన్నారు,మీ రామగుండం కార్పోరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం



### నమో యువ 3కె రన్ లో పాల్గొన్న శంకర్‌పల్లి

## బిజెపి నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): హైదరాబాద్ నెక్లెస్ రోడ్, ట్యాంక్ బండ్ వద్ద ఆదివారం నమో యువ 3కె రన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శంకర్‌పల్లి నుండి మండల, మున్సిపల్ నాయకులు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ యువతలో డ్రగ్స్ మత్తు ప్రభావంపై అవగాహన కల్పించి, డ్రగ్స్ రహిత దేశంగా భారత్ ను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో 3 కె కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు ఉన్నారు



## అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా ఎర్రోళ్ల శ్రీకాంత్

షాద్ నగర్. సెప్టెంబర్ 21(మన సాక్షి గొంతుక)కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో నందిగామ సుధాకర్,దేశాల జైపాల్, దేశాల రమేష్,ఎర్రోళ్ల జగన్, సురేందర్,సి. ప్రేమ్ కుమార్ సమక్షంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అంబేద్కర్ యువజన నూతన అధ్యక్షుడిగా ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు కర్రోళ్ల ప్రభాకర్, కార్యదర్శి వెంకటాపురం తరుణ్, ప్రధాన కార్యదర్శి ఎక్కల అనిల్,కోశాధికారి దేశాల రాహుల్,సోషల్ మీడియా అరుణ్,నిఖిల్, ఉదయ్, ప్రచార కార్యదర్శిలు రాజేష్,శ్రీరాములు, సలహాదారుడు సురేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 21 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం , లోని రంగాధమునిపల్లి గ్రామం లో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాటేటి తిరుపతి మాట్లాడుతూ నిజాం నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలు,స్వాతంత్ర ఉద్యమ పోరాటంతో పాటు తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో మాటేటి పోషమాళ్ళు,యువజన సంఘం అధ్యక్షుడు మాటేటి తిరుపతి,పెధురి రాయమల్లు, గుంటుకుల రమేష్, క్యాష గంగాధర్, జేగిశెట్టి స్వామి పెద్దూరి కుమారస్వామి ఎనగాదుల కమలాకర్ , చింతకింది స్వామి, సిరిహరి, మల్లేశం, దాతద్రి, అందె తిరుపతి, మహేష్, శ్రీకాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## ఇచ్చిన మాట ప్రకారం పెంచన్లను పెంచాల్సిందే:

### ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మాసాయిపేట యాదగిరి మాదిగ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే పింఛన్లను పెంచాలని లేని పక్షంలో సీఎం రేవంత్ రెడ్డితో తాడోపేడో తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్ శంకర్‌పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీల ముట్టడి సందర్భంగా శంకర్‌పల్లి మండలం మోకిల, దొంతాన్ పల్లి గ్రామంలో పంచాయతీ జన్వాడ వార్డు కార్యాలయల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ అధికారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులు వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు చేయూత పింఛను దారులకు పెంచన్లను పెంచుతామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు చేయూత పింఛను దారులకు నాలుగు వేలకు, వికలాంగులకు ఆరువేల రూపాయలకు పెంచాల్సిందేనన్నారు. ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో తన మాట నిలబెట్టుకోవాలన్నారు.



## స్కేటింగ్ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించిన ప్రకాష్ గౌడ్

మన సాక్షి గొంతుక. శంషాబాద్, స్కేటింగ్ రంగంలో చిన్న వయస్సు నుంచే ప్రతిభ చూపిస్తున్న క్రీడాకారులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆదివారం ప్రత్యేకంగా అభినందించారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎస్.కె.ఎస్. స్కేటింగ్ గ్రౌండ్‌లో మహబూబ్‌నగర్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ%ఔ%"అత్యల్ప వయసులోనే స్కేటింగ్ రంగంలో రాణిస్తూ, దేశానికి, రాష్ట్రానికి గౌరవం మరియు కీర్తిని అందిస్తున్న చిన్నారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను," అని తెలిపారు. ఈ సందర్భంగా, క్రీడాకారుల ప్రతిభను ఆసక్తిగా తిలకించిన ఎమ్మెల్యే, పోటీలలో మొదటి, రెండో, మూడో స్థానాలను గెలిచిన క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్కేటింగ్ వంటి క్రీడల ద్వారా పిల్లలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోలన్. సుష్మా మహేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సంజయ్ యాదవ్,ఇతరులు పాల్గొన్నారు



## వృద్ధులు, వితంతులు, వికలాంగుల పెన్షన్ పెంపుపై ఆందోళన

మన సాక్షి గొంతుక. షాద్ నగర్ రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం నర్సప్ప గూడ్ మరియు చేగూర్ గ్రామ పంచాయతీల ముందు ఈరోజు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు జాంగారి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతులు, వికలాంగులు తమ వంతుని హక్కుల కోసం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సెక్రటరీకు వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ నందిగామ మండల ఇన్చార్జ్ చెన్నగళ్ళ శ్రావణ్ కుమార్ మాదిగ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం వృద్ధులు, వితంతులు, వికలాంగులకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని మరియు హామీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాల్సిన అవసరం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులకూ దరఖాస్తు చేసిన తేదీ నుండినే పెన్షన్ ఇవ్వాలని, లేకపోతే వృద్ధులు, వితంతులు, వికలాంగుల సత్తా త్వరలో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహిళా సమాఖ్య (%వీమీ%) గ్రామ అధ్యక్షురాలు కోరని మల్లమ్మ మాదిగ, పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామాల నుండి వృద్ధులు, వితంతులు, వికలాంగులు భారీ సంఖ్యలో కార్యక్రమంలో చేరి తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

## పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పేదలకు పంచాలి...

### సామాజిక సాహితీవేత్త దొనికెన,కుమారస్వామి...



మన సాక్షి గొంతుక/తొర్రూరు సెప్టెంబర్ 21. రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో పేదల కోసం నిర్మించి, ఇప్పటివరకు పంచకుండా ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు పంచే ఏర్పాట్లు చేయాలని సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆదివారం నాడు దొనికెన కుమారస్వామి విలేకరులతో మాట్లాడారు..ముఖ్యంగా తొర్రూరు మున్సిపాలిటీ పరిధి లోని చెర్లపాలెం రోడ్డులోని, అమ్మాపురం రోడ్డులోని దాదాపు 350కి పైగా డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తి అయి, పంపిణీకి అనుకూలంగా ఉన్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా ఉండడం, పేదల పట్ల ప్రభుత్వానికి గల నిర్లక్ష్యానికి నిదర్శనమని కుమారస్వామి విమర్శించారు. ఇప్పటికైనా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ఇండ్లు నిర్మించి ఇచ్చి, పేదల కండ్లల్లో ఆనందాన్ని చూడాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన స్కీం ద్వారా పూర్తి చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లు అన్యాక్రాంతం కాకుండా, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు నిలయంగా కాకుండా చూడాలని, ప్రజాధనం వృధా కాకుండా చూడాలని కుమారస్వామి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



## అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

రాజేంద్రనగర్, మన సాక్షి గొంతుక మణికొండ మున్సిపాలిటీలోని లక్ష్మి నగర్ కాలనీలో ఇంకా పూర్తికాని అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయమని మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ కొండకల్లా నరేందర్ రెడ్డి ఆహ్వానించారు. ప్రస్తుతం పనులు అసంపూర్ణంగా ఉండటం వల్ల ప్రజలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని ఆయన గుర్తుచేశారు.వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా పనులు వేగంగా కొనసాగించమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా లక్ష్మి నగర్ కాలనీ అధ్యక్షుడు, మల్లికార్జున్, సి బీరప్ప, డి. కృష్ణ, పి. శ్రీనివాస్, మాధవ్, ప్రవీణ్ మరియు కాలానివాసులు పాల్గొన్నారు.



## కరాటేతో ఆత్మరక్షణ

### : సినీ నటుడు డా. సుమన్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని మణిదీపిక గార్డెన్ లో ఆదివారం రాత్రి హీరో సుమన్ గౌడ్ సందడి చేశారు. ఫస్ట్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ డెమో కప్- 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హీరో హాజరయ్యారు. చీఫ్ ఆర్గనైజర్, డిఎస్ఎస్ కేఏ ఫౌండర్ ప్రెసిడెంట్ కుషాల్ గడ్డం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కరాటేలో గెలుపొందిన విద్యార్థులకు హీరో సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు, సంపూర్ణ ఆరోగ్యంకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేసిన కరాటే మాస్టర్ లకు, విద్యార్థులకు నిర్వాహకుడు గడ్డం కుషాల్ కృతజ్ఞతలు తెలిపారు. కుశాల్ గడ్డలు హీరో అభినందించారు. కరాటే మాస్టర్ లను హీరో సుమన్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. హీరో సుమన్ ను నిర్వాహకుడు గడ్డం కుషాల్ గజమాలతో సత్కరించి, మేమెంటో అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. హీరోతో సెల్ఫీలు దిగడానికి అభిమానులు ఎగబడ్డారు.

## కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధి 15వ వార్డు అయ్యప్ప రెడ్డిగూడెంకు చెందిన కమ్మరి దశరథ్ (38) మద్యానికి బానిసై రోజు తాగి ఇంటికి వచ్చి భార్య, కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. నిన్న రాత్రి తాగి ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడగా భార్య తిట్టిందని, తన గదిలోకి వెళ్లి, తలుపులు వేసుకొని, తన భార్య చీరతో ఊరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గదిలోకి వెళ్లి చూసేసరికి అప్పటికే చనిపోయి ఉన్నాడని తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## గ్రామపంచాయతీ సిబ్బందికి వస్త్రాలను పంపిణీ చేసిన కుమారుడు సురేందర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్‌గండేటి)శంకర్‌పల్లి మండల పరిధిలోని టంగటూరు గ్రామానికి చెందిన మున్సిపల్ ఉద్యోగి సురేందర్ తల్లిదండ్రులు కీశే. కమ్మరి పాండు, చంద్రకళల జ్ఞాపకార్థం ఆదివారం తన నివాసంలో గ్రామపంచాయతీ సిబ్బందికి కుటుంబ సభ్యులతో కలిసి దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ తన వంతుగా పేదలకు వస్త్రాలను పంపిణీ చేయడం, ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ పేదలకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.


## ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 21 (మన సాక్షి గొంతుక) బతుకమ్మ అంటే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక. బతుకమ్మ పాటలు లో మహిళల కష్టసుఖాలు. ప్రేమ. స్నేహం. బంధుత్వం. ఆప్యాయతలు. భక్తి. ఉంటాయి. సుమారు 1000 సంవత్సరాల నుండి బతుకమ్మను తెలంగాణ ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఆడపడుచుల అస్తిత్వం బతుకమ్మ పండుగ లో ఉంది. బతుకమ్మ ఏ కవి కలానికి అందని తీయని మహాకావ్యం. నీటిని గాలిని శుద్ధి చేసి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించే వైద్య చర్య లాగా కూడా భావించవచ్చును. తామర' తంగేడు అల్లి. బంతి. గునుగు. మొదలైన తెలంగాణలో దొరికే ప్రతి పువ్వుతో బతుకమ్మను పేరుస్తారు వీటిలో ఔషధ గుణాలు కోకొల్లలుగా ఉన్నాయి. ఆడబిడ్డలు తన ఇంటిలో జన్మించిన మహాలక్ష్మి అని కుటుంబ సభ్యులందరూ పాదాలకు నమస్కరించే సాంప్రదాయం కూడా తెలంగాణలో ఉందని మహిళా తల్లులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు

# పాముకాటుకి గుర్రై రైతు మృతి

## శోకసముద్రం లో కుటుంబ సభ్యులు

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 21 (మన సాక్షి గొంతుక )తిరుమలాయపాలెం మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన బొమ్మెనపల్లి. వీరన్న తండ్రి చంద్రయ్య వయసు 53 సంవత్సరాలు కులం కుమ్మరి ,తనకున్న స్వంత వ్యవసాయభూమి రెండు ఎకరాలు మాత్రమే కానీ ఆ కొద్ది భూమితో పంట తక్కువ పండటం తో ఇంకా బాగా కష్ట పడి ఎక్కువ పంట పండించు కోవాలని అదే గ్రామంలోని ఇద్దరు రైతుల వద్దనుండి పది ఎకరాలు కౌలుకి తీసుకొని కష్టపడి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు రోజులాగానే వ్యవసాయపనుల నిమిత్తమని ఈరోజు (ఆదివారం) ఉదయం సుమారు 9 గంటలకు అతను కౌలుకి తీసుకున్న వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి అతను వేసిన పత్తి చేనులో కలుపు మొక్కలు తొలగించేందుకు తనకున్న రెండు ఎద్దులతో గొర్రు కట్టుకొని పత్తి చేనును పాటు చేస్తుండగా ఆకస్మాత్తుగా అతని వైపుగా వచ్చిన విషపూరితమైన పెంజర పాముపై తను కాలు క్రిందతొక్కడంతో పాము తన కాలుకి కాటు వేసింది అట్టి విషయాన్ని అతను గమనించి నన్ను పాము కరిచిందని గమనించి. ఆ పామును చూసి వెంటనే చంపి చేత పట్టుకొని ఊర్లోకి వచ్చి తన కుటుంబీకులకు చెప్పి వారి సహాయంతో ఖమ్మం పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యసేవల నిమిత్తం వెళుతుండగా విషం బాడీ లోకి వెళ్లి చల్లటి చెమటలు పట్టి కండ్లుతిరిగి స్పృహ తప్పి పడిపోగా ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లగా అక్కడ ఇతనిని పరిశీలించిన వైద్యులు ఇతను చనిపోయినారని ఆసుపత్రి వైద్యులు తెలపడంతో , డెడ్ బాడీని వెంటనే తిరిగి పైనంపల్లి తన స్వగ్రామానికి తీసుకువచ్చిన బంధువులు. చనిపోయిన వ్యక్తికి భార్య. మల్లమ్మ., కుమారుడు మహేష్ , కుమార్తె హేమలత కలరు. కుమార్తెకి పెండ్లి చేశారు. కాగా కుమారుడు చదువుకొనుచున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భార్య , కుమారుడు, కుమార్తె. రోదిస్తూ ఇంటి యజమాని చనిపోవడంతో మా కుటుంబం అధోగతి పాలయిందని భార్య, కుమారుడు, కుమార్తె రోధిస్తున్న రోదనలు మిన్నంటాయి. పాము కాటు గుర్రై మరణించిన ఓ యువ రైతు కుటుంబాన్ని గవర్నమెంట్ తక్షణమే స్పందించి ఆదుకోవాలని చనిపోయిన రైతు కుటుంబ సభ్యులు , గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు అదేవిధంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్న గ్రామ ప్రజలు

### ఎంగిలి పూల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న సపైర

## అపార్ట్మెంట్ అధ్యక్షురాలు చైత్రిక రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధి మోకిల గ్రామంలో సఫైర్ అపార్ట్మెంట్ లో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా అపార్ట్మెంట్ అధ్యక్షురాలు చైత్రిక రెడ్డి పాల్గొని తెలంగాణ ఆడపడుచులందరికీ ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే వేడుక అని తెలిపారు. తెలంగాణ గ్రామీణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని తెలిపారు.ఈ పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపదమాస అమావాస్య నుండి తొమ్మిది రోజులపాటు తీరోకపువ్వులతో బతుకమ్మను పేర్చి మహిళా తల్లులందరూ పట్టువస్త్రాలు ధరించి, చిన్నలు పెద్దలు అనే తేడా లేకుండా, మహిళలందరూఆడుతూ పాడుతూ గౌరమ్మను పూజిస్తూ, చివరి రోజు నీటిలో నిమజ్జనం చేస్తారు.పూర్వం నవాబులు భూస్వాములు పెతందారుల చేతులలో భూమికోసం భుక్తి కోసం ఎంతోమంది మహిళలు మానప్రాణాలతో అసువులు భాశారు.వారికీ ప్రతికగా తోటి మహిళలను బ్రతికించుకోవడానికి ప్రకృతిలోని తీరొకపువ్వులను పేర్చి గౌరమ్మను బతుకమ్మ బతుకమ్మ అని కొలుస్తూ బతికించుమని వేడుకున్న తంతే ఈ పండుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌనిక రెడ్డి, మనిలా రెడ్డి, లక్ష్మిరెడ్డి, ప్రియా రెడ్డి పాల్గొన్నారు.



# సీఎంఆర్ చెక్కు పంపిణీ

చేసినరాష్ట్ర మాజీ మహిళా కార్పొరేషన్ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 21 (మన సాక్షి గొంతుక )
ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధి లోని గట్టయ్య సెంటర్ నందు గల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో రఘురాం రెడ్డి గారి సిఫారసు మేరకు మంజూరైన 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన ఎలగందుల లింగయ్యకు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీమతి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి , ఎంపీ కార్యాలయం ఇంచార్జ్ కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి లింగయ్యకు చెక్కును అందజేసిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పరీక్ష పెట్టిన పేదరికం..

## వంశీకృష్ణను డాక్టర్ చేద్దాం రండి!





మన సాక్షి గొంతుక. షాద్ నగర్తల్లిదండ్రులు లేని చిన్న వయసులోనే బాబాయ్, పిన్ని అండతో చదువుల్లో రాణించిన వంశీకృష్ణ ఇప్పుడు ఎంబిబిఎస్ సీటు దాకా చేరుకున్నాడు. ప్రభుత్వ కోటాలో సీటు పొందినా, ట్యూషన్ %-% హాస్టల్ ఫీజులు కట్టలేని పరిస్థితి ఎదురవుతోంది. పేదరికం మరోసారి అతని భవిష్యత్తుకు అడ్డుపడుతోంది.జిల్లేడు చౌదరిగూడా మండలం చెగిరెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన వంశీకృష్ణ పుట్టిన మూడు ఏళ్లకే అమ్మా, నాన్నను కోల్పోయాడు. బాబాయ్ భీమయ్య, యాదమ్మ, రమేష్, అనసూయ దంపతులు అతన్ని తమ సొంత కొడుకులా పెంచి చదివించారు. ప్రభుత్వ పాఠశాల, గురుకుల సొసైటీలో చదువుకున్న వంశీకృష్ణ కష్టపడి ఎంబిబిఎస్ సీటు సంపాదించాడు.ఇప్పుడు అడ్డంకి ఏంటంటే%ట్యూషన్ ఫీజు రూ.25 వేల రూపాయలు, హాస్టల్ ఖర్చులకూ మరో రూ.25 వేలు అవసరం. ఈ మొత్తం రూ.50 వేల రూపాయలు దొరికితే అతని చదువు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు సాగుతుంది.డాక్టర్ అవ్వడమే లక్ష్యంగా కృషి చేస్తున్న వంశీకృష్ణ సమాజానికి, పేదలకు, అనాథ పిల్లలకు సేవ చేయాలనుకుంటున్నాడు. దాతలు ముందుకు వస్తే ఒక పేద బాలుడి కల నెరవేరడమే కాక, సమాజానికి ఒక డాక్టర్ని అందిస్తాం. సాయం చేయాలనుకునే వారు %ఫ్రాష్ట్రశీఅవూవ%: o91 91005 18302 ద్వారా సహకరించవచ్చు."హలో షాద్‌నగర్ పిలుపు.

# తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక

# బతుకమ్మ పండుగ



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):తెలంగాణ సంప్రదాయాలు బతుకమ్మ పండుగ విశిష్టత పండుగల ప్రాముఖ్యతలు ప్రకృతిని పండుగలకు ముడిపెట్టి పూజించడం వంటి ఆచారాలను సాంప్రదాయాలను తిలకించడానికి వరంగల్ జిల్లా 41వ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఎంగిలి పూల బతుకమ్మ పండుగ ను పురస్కరించుకుని తీరొక్క పూవులతో బతుకమ్మను పేర్చి పూజించే విధానాన్ని తిలకించుటకు కార్పొరేటర్ గోశాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యకరమంలో వీరి వెంట 41వ డివిజన్ మహిళలు,పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.తదనంతరం అతిథులకు కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ సన్మానం చెయ్యడం జరిగింది.ఖండాలు దాటి తెలంగాణ సంప్రదాయాలను తిలకించుటకు విచ్చేసి ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం కల్పిస్తున్న అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా స్త్రీల మైత్రి పండుగ

స్త్రీల పాత్ర ప్రధానమైనది స్త్రీలను గౌరవించి ప్రోత్సహించిన యేసు

డోర్నకల్ డైసీస్ స్త్రీల మైత్రి సెక్రెటరీ గుంటి జ్యోతి మోహన్ రావు



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 21 (మన సాక్షి గొంతుక ) మండలం లోని పిండిప్రోలు గ్రామంలో ఆదివారం సి ఎస్ ఐ, సెంట్ మేరీస్ దేవాలయంలో స్త్రీల మైత్రి పండుగ ఘనంగా నిర్వహించారు. పిండిప్రోలు పాస్టర్ చైర్మన్ బెజ్జం సామెల్, స్థానిక ఇవాంజెలిస్టు వేముల ప్రకాశరావు ఆధ్వర్యంలో స్త్రీల మైత్రి పండుగ నిర్వహించారు. ఈ ప్రార్ధన కార్యక్రమానికి అధ్యాపక పదేశకులుగా డోర్నకల్ డైసీస్ స్త్రీల మైత్రి సెక్రెటరీ గుంటి జ్యోతి మోహన్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా జ్యోతి మోహన్ రావు ప్రసంగిస్తూ సమాజంలో స్త్రీ పాత్ర ప్రధానమైనది స్త్రీలను ఏసుక్రీస్తు గౌరవించి ప్రోత్సహించాడని, మంచి కుటుంబాన్ని సమాజాన్ని నిర్మించాలంటే క్రీస్తు బోధలు ఎంతో ఉపయోగకరమని కుటుంబాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో స్త్రీ పాత్ర కీలకమని, సమాజ సేవలో కూడా క్రీస్తును అనుసరించిన మదర్ థెరిసా వంటి స్త్రీలు సమాజానికే ఎంతో సేవ చేశారని మన కుటుంబంతోపాటు సమాజ సేవలో కూడా మహిళల కీలకమని మదర్ థెరిసా వంటి స్త్రీలు ఎంతోమంది క్రీస్తు బోధలను నమ్మి క్రీస్తు ప్రేమను ప్రపంచానికి చాటి చెప్పారని, యవ్వన స్త్రీలు, మహిళలు పరిశుద్ధంగా జీవించాలని పరిశు ద్ధమైన కుటుంబాలను, సమాజాన్ని నిర్మించాలని క్రీస్తు బోధలు తెలియజేస్తున్నాయని, క్రైస్తవులకు పరిశుద్ధత ప్రాముఖ్యమైనదని, ప్రశుద్ధమైన జీవితం కలిగి ప్రతి స్త్రీ తమ కుటుంబాలకు దివిటీలుగా మారాలని, క్రైస్తవ్యం మతం కాదని, మంచిని నేర్పించే మార్గం మాత్రమే అని అందరూ ఆ మార్గంలో నడిచి మంచి కుటుంబ సమాజ నిర్మాణానికి పునాదులు కావాలని బోధించారు. ఈ పండుగకు ముఖ్య అతిథులు పాస్ట్రేట్ ట్రెజరర్ లింగమల్ల ఇసాక్, డైసస్ కౌన్సిల్ నెంబర్ జీవన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# అమావాస్య అల్పాహార పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:వాసవి క్లబ్ గెలాక్సీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో నాళ్ల మధు ఆధ్వర్యంలో అమావాస్య అల్పాహార పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గెలాక్సీ అధ్యక్షుడు తాడూరి సంతోష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ తల్లి ఆలయం వద్ద మహాలయ అమావాస్య సందర్భంగా పెంబర్తి వాస్తవ్యులు కీ.శే.బండ లక్ష్మీ బండ బీరప్ప గార్ల జ్ఞాపకార్థం వారి మనుమండ్లు బండ ఐలమల్లయ్య,బండ రవి,బండ సిద్ధులు,బండ సిద్ధిలింగం,బండ బాలరాజు,బండ ప్రభాకర్,బండ బాలకృష్ణ,బండ భాస్కర్ లు ఆలయ కమిటీ అధ్యక్షతన మహ అన్నదానం కార్యక్రమం నిర్వహించి తమ పూర్వీకులను స్మరించుకున్నారు.అనంతరం అన్నదాన దాతలను ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని,అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదన్నారు.

# పరీక్ష పెట్టిన పేదరికం

## వంశీకృష్ణను డాక్టర్ చేద్దాం రండి!




మన సాక్షి గొంతుక న్యూస్/తల్లిదండ్రులు చిన్నతనంలోనే కోల్పోయిన అభాగ్యుడు వంశీకృష్ణ.. బాబాయ్ పిన్ని అండతో చదువుల్లో రాణించి ఎంబిబిఎస్ సీటు దాకా చేరుకున్నాడు. ప్రభుత్వ కోటాలో సీటు దక్కినా ఇప్పుడు ఫీజులు, హాస్టల్ ఖర్చులు





భరించలేని పరిస్థితి. ట్యూషన్, హాస్టల్ ఫీజులు కలిపి రూ.50 వేల రూపాయలు అవసరం. పేదరికం మరోసారి అతని భవిష్యత్తుకు అడ్డుగా మారింది.జిల్లేడు చౌదరిగూడా మండలం చెగిరెడ్డి ఘనపూర్ గ్రామానికి




చెందిన వంశీకృష్ణ పుట్టిన మూడు ఏళ్లకే అమ్మా నాన్నను కోల్పోయాడు. బాబాయిలు భీమయ్య%-%యాదమ్మ, రమేష్%-%అనసూయ దంపతులు అతన్ని తమ కొడుకుగా భావించి కష్టపడి చదివించారు. ప్రభుత్వ పాఠశాల, గురుకుల సొసైటీల్లో చదువుకున్న ఈ కుర్రాడు అంకితభావంతో కృషి చేసి ఎంబిబిఎస్ సీటు సంపాదించాడు. లక్షలు వెచ్చించే సీటు ప్రభుత్వ కోటాలో లభించిందిగాని, ఇప్పుడు ఫీజులు కట్టలేని పరిస్థితి.వంశీకృష్ణ చదువుకు సహాయం చేస్తే సమాజానికి ఒక డాక్టర్‌ను అందించిన వారమవుతాం. సాయం చేయాలనుకునేవారు 9100518302 ఫోన్ పేకు పంపవచ్చు.దాతల సహకారంశివలింగం యాదవ్ ముట్పూర్ 2,016 రూపాయలు సహాయం.ప్రముఖ కాంట్రాక్టర్ వై. గోపాల్ రెడ్డి పదివేల రూపాయలు సహాయం.బూర్గుల సోన్నజాల రాజు 516 రూపాయలు సహాయం.రిపోర్టర్ పటోళ్ల వెంకటేశ్వర రెడ్డి 1,016 రూపాయలు సహాయం.మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ 2,000 రూపాయలు సహాయం.బిఆర్ఎస్ గిరిజన నేత చందు నాయక్ ప్రస్తుతం 11,000 రూపాయలు అందజేస్తూ, ప్రతి సంవత్సరం 25,000 రూపాయలు చెల్లించడానికి అంగీకారం.ఈ ఉదార సహకారానికి హలో షాద్‌నగర్ కేపీ తరఫున కృతజ్ఞతలు.పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:పట్టణానికి చెందిన పుల్లూరి రవీంద్రనాథ్ గారి జ్ఞాపకార్థం వారి భార్య లక్ష్మి కూతురు కుమారులు అర్చన అమర్నాథ్ మణికంఠ లు స్థానిక రైల్వే స్టేషన్ వద్ద జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ముఖ్య సలహాదారుడు వంగ భీంరాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా పుల్లూరి రవీంద్రనాథ్ గారి జ్ఞాపకార్థం మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.ప్రజలు యువత వారి వారి గ్రామస్థాయి మండల స్థాయిలో నిరాశ్రయులకు అనాధలకు నిరుపేదలకు ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలిని తీర్చాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి,పండుగ నరేష్,బింగి నరసింహులు,కొత్తపల్లి బ్రదర్స్ సుధాకర్, ప్రకాష్,రాజు,విక్రమ్,గజ్జి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో అతి పెద్ద పండుగ బతుకమ్మ సంబరాలు

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//రామగుండం పారిశ్రమ ప్రాంతం.ఆదివారం అమావాస్య ఎంగిలి బతుకమ్మ సంబరాలు మొదలైన ఆదివారం నుండి 9 రోజులు ఎంతో శ్రద్ధతోటి బతుకమ్మలు తంగేడు పువ్వు తోటి గునుక పువ్వు తోటి గుమ్మడి పూల తోటి రకరకాల పువ్వులతోటి బతుకమ్మలు ఎంతో ఇష్టంగా పేర్చుకొని గౌరమ్మ సత్తు పిండి తోటి బతుకమ్మ పండుగ తెలంగాణలో ఎంతో పెద్ద పండుగ ఎంతో ఇష్టంగా డీజే లతో కోలాటాలతో ఈ సంప్రదాయం బతుకమ్మను ఆడుకొని ఎంతో ఉత్సాహంగా పిల్లలు ఆడుకుంటారు పరిశ్రమ ప్రాంతం గోదావరిఖనిలో వాడవాడకు ఈ బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయి 9 రోజులు ఎంతో నిష్టగా నియమంగా ఈ బతుకమ్మ నియమాలు పాటించి ఆడుకుంటారు



## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



తిరుమలాయపాలెం, 21 మండలం //మన సాక్షి గొంతుక// తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడి సమీపంలో బతుకమ్మ సంబరాలు తొలిరోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోనీ మహిళలు ఉయ్యాల పాటలు మారుమోగాయి. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో.. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చిన్నాపెద్ద సంతోషంగా ఆడిపాడారు. పెత్రమాసం తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు మొదలయ్యాయి. తీరొక్క పూలతో తీరుగా పేర్చిన బతుకమ్మలన్నీ నేలతల్లిని సింగారించాయా అన్నట్టు.. మైమరిపించాయి. రహదారులన్ని కోలాహలంగా మారాయి. ఉయ్యాల పాటలు.. గాజుల చేతుల చప్పట్లతో వీధులన్ని మారుమోగాయి. రంగురంగు పూలతో బతుకమ్మలు... ఆడపడుచుల ఆటపాటలు... సంప్రదాయ నృత్యాలతో ఎర్రగడ్డ గ్రామని హోరుఎత్తించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ గ్రామ పెద్దలు, గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## సీఎం ఆర్ యఫ్ చెక్కును లబ్దిదారులకు అందజేసిన శాసన సభ్యులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి సాగర్ మండలంలోని అన్ని గ్రామాల లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును నాగార్జునసాగర్ ఎంఎల్ ఏ కుందూరు జయవీర్ చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మేరావత్ మునినాయక్, మండల నాయకులు నాగేందర్ నాయక్, బిచ్యాలు నాయక్,బిక్కు నాయక్, శౌరి నాయక్, భీలు నాయక్,రమేష్, కొండల్, శ్రీను, రంగసాయి, పాండు,బిచ్చు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం చిన్నరామచర్ల గ్రామంలో, బతుకమ్మ సంబరాలు తొలిరోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోనీ మహిళలు ఉయ్యాల పాటలు మారుమోగాయి. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో.. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చిన్నాపెద్ద సంతోషంగా ఆడిపాడారు. పెత్రమాసం తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు మొదలయ్యాయి. తొలిరోజు గ్రామంలో బతుకమ్మ శోభ ఉట్టిపడింది. రంగు రంగుల పూలను ఒద్దికగా పేర్చి.. రాగయుక్తమైన పాటలకు లయబద్ధమైన తాళం వేస్తూ మహిళలు ఆడిపాడారు. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా.. గ్రామంలోని వీధులన్నీ బతుకమ్మలతో మురిసిపోయాయి.తీరొక్క పూలతో తీరుగా పేర్చిన బతుకమ్మలన్ని నేలతల్లిని సింగారించాయా అన్నట్టు.. మైమరిపించాయి. రహదారులన్ని కోలాహలంగా మారాయి.మహిళలు అంబరాన్ని తాకే సంబూరంతో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాన్ని జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారిణి కళ్లెం శైలజ,కంత్రి రమ,గాదెపాక దీపకళ యావల్ల దానమ్మ, కంత్రి భాగ్య, యావల్ల భాగ్య, రామగళ్ళ అరుణ, గాదెపాక లక్ష్మి, బెజుగం పుష్ప, సలోమి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## జూపెడ గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మ



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 21 (మన సాక్షి గొంతుక)తెలంగాణ సాంస్కృతిక వైభవంలో బతుకమ్మ పండుగ ను జూపెడ గ్రామంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వనవాసం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు ఎంగిలిపూల సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు ఈ పండుగలో అమావాస్యను అమావాస్య పేర్కొంటారు ఇది అశ్వయుజ మాసంలో మొదటి రోజు జరుపుకొని ఎంగిలిపూల బతుకమ్మ దీనిని పెద్ద బతుకమ్మల ఆరంభంగా తొలి పూల పండుగగా జరుపుకుంటారు. ఎంగిలిపూల బతుకమ్మను సాధారణంగా అశ్వయిజమాసంలో వచ్చే మహాలయ అమావాస్య రోజున వేడుకగా నిర్వహిస్తారు. ఈరోజు నుండి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమై చివరిగా సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ఈ సందర్భంగా పల్లెల్లో పట్టణాల్లో మహిళలు చిన్నపిల్లలు చెరువుల దగ్గర ఇళ్ల వద్ద గుంపులుగా చేరి పూలతో బతుకమ్మల అలంకరిస్తారు ప్రధానంగా గన్నే పూలు, చామంతి పూలు, తంగేడు పూలు,బంతి, గోరంట, గడ్డి పూల, వంటివి ఉపయోగిస్తారు ఇవన్నీ ప్రకృతి ప్రసాదించిన సీజనల్గా వచ్చే పూలు కావడం విశేషం. వనవాసం జ్యోతి తిప్పారెడ్డి స్వాతి ఇందుర్తి స్వాతి కోలా ఉప్పమ్మ ధోనిపల్లి సుమలత దోనెపల్లి సంపతి గడ్డం సులోచనమ్మ బుద్ధ వెంకటలక్ష్మి అందరు కలసి బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు